ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.10.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశం - మాల్దీవులకు 4 వందల మిలియన్ డాలర్ల మద్దతును , 3 వేల కోట్ల రూపాయల నగదు మాఫీని కల్పించింది.
2. కేంద్రం - రాష్ట్రాల సమన్వయంతో దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
3. జమ్మూకశ్మీర్, హర్యానా శాసనసభల ఓట్ల లెక్కింపు రేపు జరుగుతుంది.
4. నిన్న చెన్నైలో జరిగిన ఎయిర్ షో ఘటన లో మరణించిన కుటుంబ సభ్యులకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేశారు.

## EVE PM - MALDIVES TALKS

మన దేశం - మాల్దీవులకు 4 వందల మిలియన్ డాలర్ల మద్దతును, 3 వేల కోట్ల రూపాయల నగదు మాఫీని కల్పించింది. మాల్దీవులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను పరిష్కరించడంలో ఈ చర్య తోడ్పడుతుంది . ఈరోజు న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మ యిజ్జు మధ్య జరిగిన ప్రతినిధుల స్థాయి చర్చల సందర్భంగా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. నగదు రుణమాఫీ , అవినీతిని నిరోధించడం , ద్వైపాక్షిక సహకారంతో సహా రెండు అవగాహన ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారతదేశం - మాల్దీవులు సమగ్ర ఆర్థిక, సముద్ర భద్రత భాగస్వామ్యానికి, వ్యూహాత్మక దిశను అవలంబించాయని డాక్టర్ ముయిజ్జుతో చర్చల అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ

చెప్పారు. అభివృద్ధి భాగస్వామ్యమే తమ ఇరు దేశాల మధ్య సంబంధాలకు మూల స్తంభమని, భారతదేశం ఎల్లప్పుడూ మాల్దీవుల ప్రజల మౌలిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నేపధ్యంలో ఈ ఏడాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాల్దీవులకు చెందిన 100 మిలియన్ డాలర్ల "ట్రెజరీ బిల్లులను" విడుదల చేసిందని మోదీ తెలిపా రు. మాల్దీవుల ప్రజలకు నిత్యావసర వస్తువుల అవసరాలను తీర్చడం , ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగునీరు అందుబాటులో ఉంచడం, కోవిడ్ సమయంలో ఆ దేశానికి వ్యాక్సిన్‌లు అందించడం వంటి విషయాల్లో పొరుగుదేశంగా భారతదేశం తన బాధ్యతను నిర్వర్తిం చిందని ప్రధానమంత్రి గుర్తు చేశారు. భారతదేశం, మాల్దీవుల మధ్య సంబంధాలు శతాబ్దాల నాటివని ప్రధానమంత్రి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జు మాట్లాడుతూ... రెండు దేశాల మధ్య భవిష్యత్తు సహకార మార్గాన్ని నిర్దేశిం చే విధంగా విస్తృతమైన చర్చలు జరిపా మని చెప్పారు. భారత్ - మాల్దీవులకు చేసిన ఆర్థిక సహాయానికి ముయిజ్జు కృతజ్ఞతలు తెలియజేశారు.

**NSD**

**LWE MEETING:**

కేంద్రం - రాష్ట్రాల సమన్వయంతో దేశం లో నక్సలిజా న్ని పూర్తిగా నిర్మూ లి స్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్షా సమావేశానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. నక్సల్స్ హింసాత్మక ఘటనలు 16 వేల నుంచి దాదాపు 7 వేల 700 కి తగ్గాయని, వచ్చే ఏడాది నాటికి ఈ సంఖ్య మరింత తగ్గుతుందని హోంమంత్రి హామీ ఇచ్చారు. పౌరులు , భద్రతా దళాల మరణాలు 70 శాతం తగ్గాయని హోం మంత్రి చెప్పారు . అభివృద్ధి పథంలో నక్సలిజమే పెద్ద అవరోధమని, దీని వల్ల ఎవరికీ ప్రయోజనం లేదన్నారు. నక్సలిజంతో సంబంధం ఉన్న యువకులంతా ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఈశాన్య , జమ్మూ కాశ్మీర్ , ఛత్తీస్‌గఢ్ తో సహా నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల నుంచి

దాదాపు 13 వేల మంది యువత ఆయుధాలను విడనాడి ప్రధాన స్రవంతిలో చేరారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ డీజీపీ జితేందర్, తదితరులు పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్ నుంచి హోం మంత్రి హాజరయ్యారు.

**NSD**

## SHIVRAJ-FARMERS MEET

దేశంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో రైతులు , రైతు సంఘా లతో సమావేశమైన అనంతరం మాట్లాడుతూ మంత్రి... తమ ప్రభుత్వం రైతుల కోసం కృషి వికాస్ యోజన, ఫసల్ బీమా యోజన వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. భారతీయ కిసాన్ యూనియన్ చైర్మన్ ఢిల్లీ సతీష్ లంబార్దార్ ఆకాశవాణితో మాట్లాడుతూ ... వ్యవసాయ రంగంలో రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**NSD**

**COTTON DAY:**

ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పత్తి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న, ప్రపంచవ్యాప్త వస్తువుగా పత్తి ప్రాముఖ్యతను గుర్తించడానికి , పత్తి రైతులు , పత్తి పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పత్తిని ప్రధానంగా వస్త్ర పరిశ్రమలో ఉపయోగిస్తున్నప్పటికీ, పశుగ్రాసం, వైద్య సామాగ్రి, ఆహారంలో వాడే నూనె తయారీకి కూడా పత్తిని ఉపయోగిస్తారు . ప్రస్తుతం , ప్రపంచంలో చైనా తర్వాత భారతదేశం రెండవ అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారుగా ఉంది.

**NSD**

## J&K: CEO VOTE COUNT

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు రేపు జరు గుతుంది. ఓట్ల లెక్కింపును

సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రధాన ఎన్నికల అధికారి పాండురంగ్ కె. పోల్ తెలిపారు. ఇందుకోసం పటిష్టమైన మూడంచెల భద్రతా, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సరైన గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తారు. జిల్లా సమాచార అధికారి పర్యవేక్షణలో కౌంటింగ్ వేదిక వద్ద ప్రత్యేక మీడియా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**NSD**

## HARYANA-COUNTING

అలాగే రేపు హర్యానా శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కూడా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు.

**NSD**

## STALIN -EX GRATIA

నిన్న చెన్నైలో జరిగిన ఎయిర్ షో ఘటనలో మరణించిన కుటుంబ సభ్యులకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని , భారత వైమానిక దళానికి పూర్తి సహకారం అందజేస్తోందని అన్నారు. ఇది దురదృష్టకర సంఘటన అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

**NSD**

## ISRAEL-LEBANON: ISRAEL ALERT:

ఇజ్రాయెల్ పై హమాస్ తీవ్రవాద సంస్థ దాడులు జరిగి ఈరోజుకి ఏడాది పూర్తి కావడంతో పశ్చిమాసియా ప్రాంతం అంతా అప్రమత్తత ప్రకటించారు. 1200 మంది ఇజ్రాయేలీల మరణానికి కారణమైన ఈ దాడితో పశ్చిమాసియాలో తీవ్రమైన సైనిక ఘర్షణలు ప్రారంభమయ్యాయి. గాజా నుంచి ఈరోజు దీర్ఘ శ్రేణి క్షిపణి దాడులు జరగవచ్చునని తాము భావిస్తున్నామని

ఇజ్రాయెల్ రక్షణ దళాలు చెప్పాయి. Israel ప్రధానమంత్రి Benjamin Netanyahu ఉత్తర సరిహద్దు వద్ద సైన్యాన్ని కలుసుకున్నారు. అక్కడకి కొద్ది మీటర్ల దూరంలోనే Hezbollah తీవ్రవాద సంస్థకి చెందిన స్థావరాలు ఉన్నాయి. నేతన్యహు సైనికులను ఉద్దేశించి ప్రసంగించి వారి కృషిని ప్రశంసించారు. ఇదిలా ఉండగా, ఇరాన్ లో ఈ ఉదయం విమాన సేవలను ఇరాన్ పౌర విమానయాన సంస్థ నిలిపివేసింది. ఇరాన్ క్షిపణి దాడికి ప్రతీకారం తీర్చుకుంటాయని ఇజ్రాయెల్ గత వారం ప్రకటించడంతో ఇరాన్ ముందు జాగ్రత్త చర్యగా విమానసేవలు రద్దు చేసింది. పశ్చిమాసియా ఘర్షణలో చోటుచేసుకున్న తాజా పరిణామా లలో అనేక చోట్ల హింసకాండ చెలరేగింది. ఉత్తర గాజాలో జబాలియా ప్రాంతం పైన తాను అదుపు సాధించినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది.

NSD

**DIPA KARMAKAR-RETIREMENT**

భారత జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ క్రీడా రంగం నుంచి తన రిటైర్మెంట్ ను ప్రకటించింది. 25 సంవత్సరాల పాటు క్రీడా రంగంలో కొనసాగింది. ఆరోగ్య కారణాల దృష్ట్యా తాను రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు తెలిపారు.

**NSD**

**PKM EP-I 07.10.2024**

**EVE PM - MALDIVES TALKS**

India has extended support of 400 million dollars and a bilateral currency swap of 3,000 crore rupees to the Maldives. The support will be instrumental in tackling the ongoing financial challenges faced by the Maldives. The decision in this regard was taken during the delegation level talks between Prime Minister Narendra Modi and President of Maldives Dr Mohamed Muizzu in New Delhi today. Besides, the currency swap agreement, the two Countries signed two MoUs including on bilateral cooperation on preventing and combating corruption. Two MoUs were also renewed between the two countries on Capacity Building Programs for Maldivian judicial officers and in the field of Sports and Youth Affairs.

In a press statement after the holding the talks with Dr Muizzu, Prime